RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శనివారం 12 అక్టోబర్ 2024

Digital Edition

## దివ్వెల మాధురిపై కేసు నమోదు.

**మన సాక్షి గొంతుక డెస్క్**



దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తిరుమలలో దివ్వెల మాధురిపై కేసు నమోదైంది. టీటీడీ అధికారుల ఫిర్యాదు మేరకు తిరుమల వన్ టౌన్ పోలీసులు మాధురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ఇటీవల వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్తో కలిసి మాధు తిరుమలకు వచ్చినప్పుడు రీల్స్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. శ్రీవారి ఆలయం, పుష్కరిణి వద్ద రీల్స్, ఫొటోషూట్ చేయడం పట్ల టీటీడీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది టీటీడీ నిబంధనలు, ఆలయ సంస్కృతినిఉల్లంఘించడమేనని, తమ వ్యక్తిగత విషయాలను మీడియాతో పంచుకుంటూ సహజీవనం చేస్తున్నామని చెప్పడం ద్వారా హిందువుల మనోభావాలు దెబ్బతీశారని అభిప్రాయపడింది. దీంతో ఆమెపై విజిలెన్స్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.టీటీడీ ఏవీఎస్వో ఎం.మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దివ్వల మాధురిపై తిరుమల వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తిరుమల మాడవీధుల్లో వ్యక్తిగత విషయాలు మాట్లాడటం నిబంధనలకు విరుద్ధమని తిరుమల డీఎస్పీ విజయశేఖర్ తెలిపారు. అక్కడ పవిత్రమైన శ్రీవారికి సంబంధించిన విషయాలు మాత్రమే మాట్లాడాలని.. వ్యక్తిగత విషయాలను మాట్లాడటం నిషేధమని పేర్కొన్నారు. ఏవీఎస్వో మనోహర్ ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ 292, 296, 300 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని చెప్పారు.

## సమగ్ర కులగణనపై తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్రంలో సమగ్ర కులగణనపై తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది. సామాజిక, ఆర్థిక, విద్య అంశాలపై సర్వే చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే బాధ్యతను ప్రణాళిక శాఖకు అప్పగిస్తున్నట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని జీవోలో పేర్కొన్నారు.

## తిరుమల క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామికొలువుదీరిన తిరుమల క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీవారి రథోత్సవం వైభవంగా సాగింది. ఆద్యాంతం భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవం కొనసాగింది. శ్రీదేవి, భూదేవి సమేతుడైన మలయప్ప స్వామి రథంపై నుంచి తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. గోవింద నామస్మరణ చేస్తూ భక్తులు రథాన్నిలాగారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తిరుమలకు భారీగా చేరుకోగా.. గ్యాలరీలు కిక్కిరిశాయి.ఇక రాత్రి మలయప్పస్వామి అశ్వవాహన సేవ ముగియనున్నది. అశ్వవాహనంపై అశ్వంపై కల్కి అవతారంలో భక్తులకు స్వామివారు అనుగ్రహించనున్నారు. ఈ అశ్వవాహన సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రేపు చివరిఘట్టమైన చక్రస్నానంతో ఉత్సవాల పరిసమాప్తి కానున్నాయి. శనివారం దసరా పండుగ రోజున మలయప్పస్వామి, చక్రత్తాళ్వార్కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహించనున్నారు. భక్తులు సైతం పుణ్యస్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేసింది.తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. టోకెన్లు లేని భక్తుల సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతున్నది. శ్రీవారి సర్వదర్శనానికి 26 కంపార్ట్మెంట్లలో వేచివున్న భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని దర్శించుకున్న 60,775 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారికి 25,288 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.3.88కోట్లు ఆదాయం సమకూరింది.

## పోలీస్ కమిషనరేట్ లో ఆయుధ పూజ..


**మన సాక్షి గొంతుక డెస్క్**



దేశవ్యాప్తంగా శనివారం ఘనంగా జరగనున్నాయి. అందరూ పిల్లాపాపలతో కలిసి దసరా పండుగ జరుపుకోనున్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ కార్యాలయాల్లో, పని ప్రాంతాల్లో విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం కలబురగి సిటీ లో కమిషనర్ రేట్ లో కూడా దసరా వేడుకలు జరిగాయి.కలబురగి పోలీస్ కమిషనర్ డాక్టర్ శరణప్ప ఎస్డీ సమక్షంలో కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ అనంతరం కలబురగి పోలీస్ కమిషనర్ శరణప్ప కార్యాలయంలోని ఆయుధాలపై పురోహితులు వేదమంత్రాలతో పూజించి ఇచ్చిన అక్షతలను చల్లారు. చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇవాళ తాము కార్యాలయంలో దసరా పండుగ జరుపుకున్నామని, ఈ సందర్భంగా ఆయుధ పూజ చేశామని అన్నారు. అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వందేళ్ల దోపిడీ

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఆల్ ఇండియా మజ్లిస్–ఇ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఎంఐఎం) పార్టీతో స్నేహం వేరు.. శాంతిభద్రతలు వేరని తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ అన్నారు. ఆయన కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్పై దాడి విషయాన్ని సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఆయన శుక్రవారం మీడియా చిట్చాట్లో మాట్లాడారు.”దాడుల విషయంలో కఠినంగా ఉంటాం. పార్టీలో నేతల చేరికలు జరిగిన చోట కొంత ఇబ్బంది అవుతుంది. అందుకే చేరికలకు బ్రేక్ వేశాం. దసరాకు రెండో విడత కార్పోరేషన్ పదవులు అనుకున్నాం. కానీ కుదరలేదు. దీపావళి లోపు పూర్తి చేస్తాం. త్వరలోనే జిల్లా పర్యటనకు వెళ్తాను భావితరాల భవిష్యత్ కోసమే హైడ్రా, మూసీ అభివృద్ధి. మూసీ అభివృద్ధికి రు. లక్షా యాభై వేల కోట్లని ఎక్కడా మేం చెప్పలేదు.పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వందేళ్ల దోపిడీ జరిగింది. ఏఐసీసీ నేతలంత బిజీబిజీగా ఉండడం వల్లే మంత్రివర్గం, పీసీసీ కార్యావర్గం ఆలస్యం అయింది. త్వరలోనే రెండు భర్తీ చేస్తాం. మంత్రి కొండా సురేఖ ఇటీవల తన వాఖ్యలు వెనక్కి తీసుకున్నారు. ఆరోజే ఆ వ్యవహారం క్లోజ్ అయింది. మంత్రి వర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారని ప్రత్యర్థులు చేస్తున్నది ప్రచారం మాత్రమే. వాస్తవం కాదు. ఈ విషయంపై అధిష్టానం ఎటువంటి వివరణ అడగలేదు” అని అన్నారు.

## తెలంగాణకు గుండు సున్నా

**మన సాక్షి గొంతుక డెస్క్**



కాంగ్రెస్, బీజేపీపై మాజీమంత్రి హరీష్ రావు సెటైర్లు వేశారు. మరోసారి తెలంగాణకు గుండు సున్న సాధించారని ఎద్దేవా చేశారు. పక్కనున్న ఏపీకి కేంద్రం నిధులు ఇస్తుంటే.. తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీలు ఉండే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు.కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ ఎంపీలపై మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కేంద్రం పక్కనున్న ఆంధ్రప్రదేశ్కు నిధులు మంజూరు చేస్తుంటే.. తెలంగాణకు ఏం సాధిస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో ఉంటే.. తెలంగాణకు నిధులు సాధించేవారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్, బీజేపీలు విఫలమయ్యాయని ట్వీట్ చేశారు.మరోసారి తెలంగాణకు గుండు సున్నా. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ ఘోరంగా విఫలమయ్యాయి. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదు’ అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.’ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరు కాగా.. తెలంగాణకు మాత్రం దక్కింది గుండు సున్న. లోక్సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని మేము సహించేవాళ్లము కాదు’ అని హరీష్ రావు ట్వీట్ చేశారు. హరీష్ రావు చేసిన ట్వీట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణను ఏపీతో పోల్చడంపై చర్చ జరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు దీన్ని వ్యతిరేకిస్తుంటే.. బీఆర్ఎస్ సోషల్ మీడియా క్యాడర్ సపోర్ట్ చేస్తోంది.

# దసరా సందర్భంగా చీరల పంపిణీ చేసిన

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ధనలక్ష్మి దంపతులు



అక్టోబర్11మన సాక్షి గొంతుక ఆత్మకూర్(యం)మండల పరిధి పల్లెపహాడ్ గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ధనలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేశారు,ఈ సందర్భంగా చందర్ గౌడ్ మాట్లాడుతూనైజాం రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన పల్లెపహాడ్,గ్రామంలో కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు దసరా పండుగ జరుపుకొని ముందుగా జాతీయ జెండాని ఎగరవేసే ఘన చరిత్ర అని గుర్తు చేశారు,గ్రామంలోని ప్రజలందరూ దసరా పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలోగ్రామ శాఖ అధ్యక్షులు కాలె మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జల్లి శంకరయ్య,మాజీ ఎంపిటిసి సుంకరి పరుశరాములు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిరియాల బీరయ్య,కొత్తపెల్లి పెంటయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి,సుంకరి పరుశరాములు,లక్కర్ సత్యనారాయణ,ఆకుల వెంకయ్య,మాజీ వార్డ్ మెంబర్స్ వడ్డబోయిన సుధాకర్,మిరియాల వీరయ్య,గజ్జలి పరశురాములు,కొత్తపెల్లి నరసయ్య,మచ్చ నగేష్, సుంకరి సురేందర్,కొత్తపెల్లి అశోక్,నిన్ను నరేష్,కొత్తపెల్లి ప్రశాంత్,మిరియాల వెంకటేష్,కొత్త పెల్లి కృష్ణమూర్తి,గజ్వేల్ జానీ, కొత్తపెల్లి లక్ష్మణ్,బోడుపట్ల సురేందర్ రెడ్డి,లక్కర్స్ రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# జాతీయ రహదారిపై గుంతలు పూడ్చిన యువకులు

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి







మల్యాల మండలం నూకపెల్లి కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి వరద కాలువ బ్రిడ్జి వద్ద రోడ్డు గుంతలు పడి వాహన దారులకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవడం గమనించిన నూకపల్లి గ్రామానికి చెందిన యువకులు శుక్రవారం తమ సొంత డబ్బులతో రహదారిపై గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులకు సహకరించిన నక్క శేఖర్, బీనవేని శ్రీకాంత్, సామల్ల మహేష్, రుద్రవేణి ప్రశాంత్, బీనివేని సురేష్, చెక్క నర్సింహా రెడ్డిలు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మిలటరీ శ్రీను, పడాల మహేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన యువకులు.

# మృతుని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రి వర్యులు కోమటిరెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నల్గొండ జిల్లా






నల్గొండ జిల్లా ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుడు మన్యం శీను గుండెపోటుతో అకాల మరణం చెందడంతో వడ్డే భూపాల్ రెడ్డి తక్షణమే ఈ సమాచారాన్ని మన ప్రియతమ నాయకులు మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి తెలియజేయడం తో తక్షణమే స్పందించి వారి కుటుంబాన్ని ఓదార్చి ( 1,00,000) లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసి ఇక ముందు ముందు కూడా వారి కుటుంబానికి అండదండగా ఉంటానని మనోధైర్యం చెప్పిన మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వారి కుటుంబం తరపున మరియు ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## రామ్మూర్తి యాదవ్ వర్ధంతి సందర్భంగా ఆయన కు నివాళులర్పించిన ఏకే

# ఫౌండేషన్ చైర్మన్అనిల్ కుమార్ యాదవ్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గ



నాగార్జున సాగర్ నియోజకవర్గం గుండెబోయిన రామూర్తి యాదవ్ అనే పేరు బడుగు బలహీన వర్గాల ప్రజలలో చిరస్మరణీయం, బడుగుల ఉన్నతికి ఆనాడు సామాన్యులు గా రాజాకీయాలలో ఉన్న ఎందరికో రాజకీయ అవకాశాలు కల్పించిన స్ఫూర్తి శిఖరం, నాయకుడు అంటే హంగు ఆర్భాటం కాదు వారి లో ఒక్కడిగా వారి సేవకుడిగా సేవలు అందించాలని నిరూపించిన ఘనత ఆయనకే దక్కుతుంది ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనకి ఇవే మా ఘన నివాళు లు (ఫైల్ ఫోటో ) ఏ .కే ఫౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్ కుమార్

# శంషాబాద్ లో నిర్వహించిన దుర్గామాత పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి





హిందూ ధర్మం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి కొండ విశ్వేశ్వర్ రెడ్డి
ఎంపీ, బిజెపి నాయకులకు చాలుతో సత్కరించిన బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్
మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

శంషాబాద్ లోని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శుక్రవారం శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, మైలార్దేవరపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు నందకిషోర్ గుప్తా పాల్గొన్నారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్న ఎంపీ, హిందూ ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలపై సుఖసంతోషాలు, పాడిపంటలు అధికమవాలని ఆకాంక్షించారు.డాక్టర్ ప్రేమ్ రాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాతను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఘనస్వాగతం మర్యాదలతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ రాజ్, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కోరుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి ప్రత్యేక అలంకరణలు భక్తులకు దర్శనమిస్తాయని, అందరూ భక్తి భావం మరియు ఆధ్యాత్మిక చింతనతో ఉండాలని ఆకాంక్షించారు.బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఎంపీని బిజెపి నాయకులు శాలువాతో సత్కరించారు.

# అయోధ్య సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక /మొయినాబాద్



దసరా నవరాత్రుల భాగంగా మండలం లోని శ్రీరామ్ నగర్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద గల దుర్గామాత నిమజ్జనం చివరి రోజు పురస్కరించుకొని గ్రామానికి చెందిన అయోధ్య సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు అమ్మవారు మహిషాసుర మర్ధిని అవతారంలో దర్శనమిచ్చారు మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు గ్రామం లో ఉన్న ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల పోలీస్ వారి విజ్ఞప్తి

మల్యాల మండల ప్రజలకు మల్యాల పోలీస్ వారి తరపున బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు
మన సాక్షి గొంతుక / మల్యాల ప్రతినిధి




పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక ఏమనగా బతుకమ్మ మరియు దసరా పండుగలను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో జరుపుకోవాలని,మద్యం తాగి వాహనాల నడపరాదని, రాత్రి సమయంలో మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించరాదని,పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించబడుతాయి, మద్యం తాగి వాహనాల నడపరాదు.పండగ సందర్భంగా అవాంఛనీయ సంఘటన జరిగితే మల్యాల పోలీస్ లకు సమాచారం అందిచగలరని ఎస్.ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# కుటుంబ సమేతంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకుని

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మానసాక్షి మెదక్ ప్రతినిధి



మెదక్ జిల్లా ప్రజలకు దసరా,శుభాకాంక్షలు కలెక్టర్..తెలంగాణ.శుక్రవారం పాపన్నపేట మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,కుటుంబసమేతంగాదర్శించుకున్నారు.ఆలయసిబ్బంది,ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలుఅందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు.వివిధ అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తారని భక్తులు దర్శించుకుని పునీతులు కావాలని ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట ఆలయ సిబ్బంది.

# బెజడి సిద్దయ్య అంత్యక్రియలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు గౌరిగే సంపత్

మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ అక్టోబర్ 11



లింగాల గణపురం మండల కేంద్రంలో నెల్లుట్ల గ్రామంలో బెజడి సిద్దయ్య అంత్యక్రియలో పాల్గొన్న బిజెపి నాయకులు మండల అధ్యక్షులు గౌర్రె సంపత్ కాంగ్రెస్ పార్టీ బండ్లు శ్రీకాంత్ బండ్రు నరేష్ వారి అంత్యక్రియలో పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలిపి పరామర్శించారు

# షమీ పూజ ఏర్పాట్లను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 11:



విజయదశమి సందర్భంగా శనివారం కోరుట్ల మున్సిపల్ పట్టణ పరిధిలో నిర్వహించ నున్న షమీ పూజ జంబి గద్దె ప్రాంతాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. ఇటీవల జంబి గద్దె ఆధునికీకరణ కోసం ఆరు లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కృష్ణారావు కోరారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,ఎంబేరి నాగభూషణం,అన్నం అనిల్,ఆడెపు మధు,పుప్పాల ప్రభాకర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ,వెంక గౌడ్, రామచంద్ర రావు,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేటలో చండీ హోమం

నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వాహణ
మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి



మల్యాల మండలం ముత్యంపేట లో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం రోజు దేవి మండపం ఆవరణలోచండీ హోమం నిర్వహించడం జరిగింది. ఈ చండీ హోమం కార్యక్రమం లో గ్రామంలోని దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో హోమంలో చేసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ హోమం కార్యక్రమం లో భక్తులు, భవాని మాల దీక్ష దారులు,చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ ఉద్యమకారులపై కేసులను ఏంటనే ఎత్తివేయాలి
జనగామ అభివృద్ధికోసం మరోపోరాటం కు సిద్ధం
జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం జనగామ ఉద్యమ చరిత్ర పుస్తకం కోసం ఏకగ్రీవ తీర్మానం
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా జిల్లా ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యమకారులు, నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,కవులు కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారులు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు, నిర్బంధాలు ఎదుర్కుంటూ ఉద్యమం చేశారని,జిల్లా ఏర్పడితే జనగామ అభివృద్ధి చెంది ఇక్కడి యువత భవిష్యత్తు బాగుపడుతుందని జిల్లా సాధిస్తే ఇక్కడి నాయకులు జనగామ అభివృద్ధిని పట్టించుకోలేదని, జనగామ అంటేనే పోరాటం, జనగామ అంటేనే ధిక్కారం అని ఇక్కడ మెడికల్ కాలేజి,నర్సింగ్ కాలేజి జెఏసి పోరాటంతోనే సాదించుకుందని తెలిపారు. రాబోవు కాలంలో జనగామ అభివృద్ధి కోసం జనగామ జెఏసి ఆధ్వర్యంలో పెద్ద పోరాటం చేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు, బారాస నాయకులు ధర్మపురి శ్రీనివాస్,సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి,బూడిద గోపి,చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి,జరసం కవులు జి.కృష్ణ,పెట్లోజు సోమేశ్వర చారి,కాంగ్రెస్ నాయకులు జక్కుల వేణుమాధవ్,టీడీపీ నాయకులు బైరు బాబు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాగల్ల ఉపేందర్,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి కిషోర్,జెఏసి నాయకులు తుంగ కౌశిక్,అబ్బాస్,మీసాల వెంకన్న,ఆసర్ల సుభాష్, %శ్రీ%ప్రభాకర్, యేతెందర్ స్వామి,బోట్ల సాయి, నోముల శ్రావణ్,జోగు ప్రకాష్,రంగు ప్రవీణ్,జయాల అరుణ్,సన్నీ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల19న సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ అవార్డు ప్రదానం

**పోస్టర్ ఆవిష్కరించిన జనగామ కళా,సాహిత్య సంస్థలు**

**అతిధిగా హాజరైన ప్రముఖ కవి యోచన**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (అక్టోబర్ 11):**



తాడిత పీడిత ప్రజల వైపు నిలబడి వర్గపోరు బాటలో గళంలో గర్జించిన అలుపెరుగని ప్రజా వాగ్గేయకారులు అరుణోదయ నాగన్న అని పలువురు కొనియాడారు. జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం జనగామ రచయితల సంఘం,కవులు కళాకారుల ఐక్యవేదిక,స్వేచ్ఛా పబ్లికేషన్స్ జనగామ సంయుక్త అధ్వర్యంలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తండ్రి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు,ప్రజా గాయకుడు సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కార అవార్డును అరుణోదయ నాగన్నకు ప్రదానం చేయనున్న నేపథ్యంలో జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూనాగన్న ఈ అవార్డు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుద్దాల ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అవార్డు ప్రదానోత్సవం విజయవంతం చేయాలని,జనగామ నుండి కవులు కళాకారులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అతిథిగా ప్రముఖ కవి యోచన హాజరుకాగా ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కవులు కళాకారులు సాంబరాజు యాదగిరి,జి.కృష్ణ,పానుగంటి రామమూర్తి,జోగు అంజయ్య,కోడం కుమారస్వామి,అయిలా సోమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి,గుగ్గిళ్ల నర్సయ్య,గట్టగల్ల సంజీవ,చిలుమోజు సాయికిరణ్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, పిన్నింటి రత్నం,జనగామ శంకర్,మాన్యపు భుజేందర్,అంకాల సోమయ్య,చాపల మహేందర్,గూటం రమేష్,రాగల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




జనగామ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాల్నే నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలను స్థానిక నెహ్రూ పార్కు వద్ద ఉన్న నిమిశాంభిక హెూటల్ లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకర శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,జనగామ మండల మాజీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి,ఎన్ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్,జనగామ మండల మాజీ ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్,జనగామ జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షులు ఈర్ల లక్ష్మణ్,కాముని శ్రీనివాస్,మాజీ మండల ఉపాధ్యక్షులు గుజ్జుల మధు,ఎండి సర్వర్,జాయ మల్లేష్,జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్,రమావత్ శ్రీకాంత్,బిర్రు నరసింహులు,బండ విజయ్,చేన్నోజు నాగేష్ కుమార్,యాసారపు పరుశరాములు,శ్రీకాంత్ రెడ్డి,రాజు యాదవ్,కర్రె రాజు,జిల్లా సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గ దేవి మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ వెంకట్

మన సాక్షి గొంతుక / మల్యాల ప్రతినిధి



మల్యాల మండలంలో పాలు దుర్గాదేవి మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ వెంకట్ ముందుగా మండలం మండల కేంద్రంలోని నవ దుర్గా సేవా సమితి మండపంలోని దుర్గాదేవిని దర్శించుకున్న అనంతరం మండలంలోని మానాల గ్రామం లోని దుర్గాదేవిని అలాగే ముత్యంపేటలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో చండీ హెూమంలో పాల్గొని దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం మీ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ సెక్రటరీ సంత నిరంజన్ రెడ్డి,తాళ్ల హరినాథ్, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి అభిషేక్ రెడ్డి, గుర్రం శ్రీధర్ గౌడ్, పన్నాటి మల్లేశం, సిద్ధార్థ, రోహిత్, యుగేందర్, మనోజ్, విష్ణువర్ధన్, విరాట్ వర్ధన్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

# ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




ఎంసీహెచ్ హాస్పిటల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు శుక్రవారం హాస్పటల్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎంసీహెచ్ హాస్పిటల్‌లోని ఆల్ సర్వీస్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలల నుండి జీతాలు రాకపోవడంతో పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నామని,కనీసం దసరా పండుగకి అయినా ఒక నెల జీతం కూడా చెల్లించలేదని రోడ్డెక్కిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వాపోయారు. అధికారులు స్పందించి వెంటనే కాంట్రాక్టర్‌ను మార్చాలని.. ప్రతి నెల అయిదవ తారీఖున జీతం వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు హాస్పిటల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు.

# సాగర్ కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు:**



గత రెండు రోజుల క్రితం బుధవారం రోజున హాలీయ సమీపంలో గల సాగర్ ఎడమ కాలువలో ఉదయం సమయంలో స్నానానికి వెళ్లినటువంటి తల్లోజు శేఖర్ చారి (40) కాలు జారి ప్రమాదవశాత్తు కాలువలో పడి కొట్టుకుపోవడం జరిగింది. శేఖర్ చారి స్వగ్రామం పాల్వాయి వారి వృత్తి రీత్యా గత కొన్ని సంవత్సరాల క్రితం హాలియాకు వెళ్లి వృత్తి పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాలువలో కొట్టుకపోయినా రోజు నుండి జాలర్ల సహాయంతో ఎంత వెతికినా కానీ కనబడలేదు. ఈరోజు (శుక్రవారం) ఉదయ0 సమయంలో అడవిదేవులపల్లి సమీపంలో మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి మృతదేహాన్ని చూసి కుటుంబం సభ్యులకు చూపించి నిర్ధారణ చేసుకొని పోస్టుమార్టం కొరకు మిర్యాలగూడం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరిగింది.


బంధు-మిత్రులు,
శ్రేయోభిలాషులకు
విజయ దశమి
శుభాకాంక్షలు
కోలకాని భూమయ్య
M.A.(M.Phil) T.P.T, LLB
న్యాయవాది
గ్రా: గర్శకుర్తి, మం: గంగాధర, జి: కరీంనగర్
CELL: 98492 89298


జనగామ జిల్లా, పట్టణ ప్రజలకు
విజయ దశమి
శుభాకాంక్షలు....
గోదాల వంశీధర్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు